మా కలం.. మీ గళం..

# మన గళం

RNI : APTEL/ 2017/74310

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 10 శుక్రవారం 06 - 06 - 2025

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కోట్ల

3



## 48 గంటల్లో 21 సార్లు కంపించిన భూమి.

– ప్రమాదం పొంచి ఉందా..?



మన గళం, పొరుగుదేశం పాకిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. ఆ దేశంలో అతిపెద్ద నగరమైన కరాచీలో 48 గంటల్లో ఏకంగా 20కిపైగా భూ ప్రకంపనలు

2

## కొవిడ్‌కు సరికొత్త ఎంఆర్ఎన్ఏ టీకా



మన గళం, వాషింగ్టన్: అమెరికా సహా పలు దేశాల్లో కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్నవేళ, వైరస్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా పరిశోధకులు 'ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్'ను అభివృద్ధి చేశారు. నిరంతరం తన స్వరూపాన్ని మార్చుకుంటున్న సార్స్-కోవ్-2, హెచ్5ఎన్1 వైరస్‌లను సమర్థంగా అడ్డుకోగలిగే, సరికొత్త వ్యాక్సిన్‌ను పరిశోధకులు తయారుచేసినట్టు తెలిసింది. పరిశోధకులు ఎలుకలపై ప్రయోగాలు చేయగా, సార్స్-కోవ్-2లో అనేక రకాల జాతులకు వ్యతిరేకంగా బలమైన రోగ నిరోధక వ్యవస్థను కొత్త వ్యాక్సిన్ ప్రేరేపించింది. అంతేగాక, సాంప్రదాయ వ్యాక్సిన్ల కన్నా 40 రెట్లు తక్కువ మోతాదు కొత్త వ్యాక్సిన్‌కు అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో టీకా ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని భావిస్తున్నారు.వ్యాక్సిన్‌ను అప్‌డేట్ చేయడానికి కొంత సమయం పడుతున్నదని పరిశోధకుడు సురేశ్ కూచిపూడి అన్నారు.

## సాకేత్ కోర్టులో ఖైదీ దారుణ హత్య



మన గళం, : దేశరాజధాని ఢిల్లీ లో దారుణ ఘటన చోటు చేసుకుంది. సాకేత్ కోర్టు లో ఓ ఖైదీని సహచర ఖైదీలు దారుణంగా హత్య చేశారు. విచారణ కోసం తీహార్ జైలు నుంచి ఖైదీలను పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. అక్కడ లాకప్‌లో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో ఇద్దరు ఖైదీలు తోటి ఖైదీపై

2

## టూ వీలర్స్, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గాయి: రాహుల్ గాంధీ



మన గళం, న్యూఢిల్లీ: దేశంలో టూ వీలర్లు, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం కొంత మంది పెట్టుబడిదారులకు మాత్రమే పనిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

2



## బెంగళూరు తొక్కిసలాట.. మృతులు వీళ్లే..

మన గళం, 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు కోసం ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమం తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది మరణించారు. అయితే, ఈ దుర్ఘటనలో మరణించిన వారి

2


## మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు



మన గళం, అమరావతి : మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకుడు అంబటి రాంబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం గుంటూరులో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో పోలీసులతో అంబటి రాంబాబు వాగ్వాదానికి దిగారు. దీంతో విధులకు ఆటంకం కలిగించారని అంబటి రాంబాబుతో సహా

2

## ఉగ్రవాదుల కోసం వేట..




**– జమ్ము ప్రాంతంలోని 32 ప్రాంతాల్లో ఎన్ఐఏ అధికారుల సోదాలు**


మన గళం, ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. దాడికి పాల్పడిన ఉగ్రమూకల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం జమ్ము అంతటా ఎన్ఐఏ అధికారులు విస్తృతంగా సోదాలు చేపడుతున్నారు. పుల్వామా,

2

# పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం

## పవన్ కల్యాణ్

- మానవ జీవితంలో ప్రకృతికి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు
- ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ
- అనంతవరంలోని ఏడీసీఎల్ పార్క్‌లో వనమహోత్సవం నిర్వహించారు



**పర్యావరణ పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గురువారం అనంతవరంలోని ఏడీసీఎల్ పార్క్‌లో వనమహోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తానని పవన్ కల్యాణ్ ప్రమాణం చేశారు.**

మన గళం, అమరావతి: కోటి మొక్కలు నాటి.. వాటిని సంరక్షించడమే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవిలో కార్చిచుల నివారణకు, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. మానవ జీవితంలో ప్రకృతికి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఒకప్పుడు ఇంటి చిరునామాకు మొక్కలు, చెట్లు ఆనవాళ్లుగా ఉన్నాయని వెల్లడించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. మావోయిస్టు మృతి



మన గళం, రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో మళ్లీ తుపాకులు గర్జించాయి. బుల్లెట్ల వర్షం కురిసింది. మావోయిస్టు కీలక నేత హిడ్మా లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. నేషనల్ పార్కు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరు వర్గాల మధ్య భీకరమైన కాల్పులు జరిగాయి. ఈ

2

## సాకేత్ కోర్టులో ఖైదీ దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి దాడి చేసి గొంతుకోశారు. లాకప్‌లోపల రెండు గ్రూపుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘర్షణలో అమన్ అనే ఖైదీ తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. అధికారులు వెంటనే అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను విచారిస్తున్నారు.

## 48 గంటల్లో 21 సార్లు కంపించిన భూమి.

మొదటిపేజీ తరువాయి నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. ఆదివారం రాత్రి నుంచి 48 గంటల్లో దాదాపు 21సార్లు భూమి కంపించింది. ఈ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.1 నుంచి 3.6 మధ్య ఉన్నాయి. ఆదివారం రాత్రి 3.6 తీవ్రతతో సంభవించిన భూకంపం అత్యంత శక్తివంతమైందిగా అక్కడి అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనల ధాటికి మాలిర్ జిల్లా జైలు గోడ పాక్షికంగా కూలిపోయింది. దీంతో దాదాపు 216 మంది ఖైదీలు పరారయ్యారు. ఇలా కొన్ని గంటల వ్యవధిలోనే వరుసగా స్వల్ప స్థాయిలో భూమి కంపిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇది దేనికి సంకేతమో అంటూ ఆందోళన చెందుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రమాదకరమైన భూకంపం వచ్చే అవకాశం ఉందేమోనని భయపడుతున్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదంటూ అక్కడి అధికారులు సూచిస్తున్నారు. అయితే, కొన్ని స్వతంత్ర సంస్థలు మాత్రం ప్రమాదం పొంచి ఉందంటూ హెచ్చరిస్తున్నాయి. మరోవైపు 48 గంటల్లోనే దాదాపు 21 సార్లు భూమి కంపించినప్పటికీ యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే, భారతదేశానికి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ మాత్రం ఆదివారం నుంచి కరాచీ ప్రాంతంలో ఎలాంటి భూకంప కార్యకలాపాలు నమోదు చేయలేదు. దీంతో పాక్ వ్యవస్థలపై

## టూ వీలర్స్, కార్లు, మొబైల్ ఫోన్ల అమ్మకాలు తగ్గాయి: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి కానీ తన పోస్టులో ప్రధాని మోదీ గురించి ఆయన ప్రస్తావన చేయలేదు. గణాంకాలు వాస్తవం చెబుతాయని హిందీ భాష పోస్టులో ఆయన రాశారు. గత ఏడాది ద్విచక్ర వాహనాల అమ్మకాలు 17 శాతం, కార్ల అమ్మకాలు 8.6 శాతం, మొబైల్ మార్కెట్ 7 శాతం పడిపోయినట్లు రాహుల్ తెలిపారు. మరో వైపు ఖర్చులు, రుణాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఇంటి అద్దె, ద్రవ్యోల్బణం, విద్యా ఖర్చులు.. అన్నీ భారం అవుతున్నట్లు ఆరోపించారు. ఇవి కేవలం గణాంకాలు కాదు అని, ఇవి వాస్తవాలు అని తెలిపారు. ఈ ఆర్థిక వత్తిడిలో సాధారణ పౌరుడు ఇబ్బందిపడుతున్నట్లు రాహుల్ తన పోస్టులో రాశారు.

## ఉగ్రవాదుల కోసం వేట..

మొదటిపేజీ తరువాయి కుల్గాం, షోపియన్, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోని 32 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పహల్గాం ఉగ్రదాడి మూలాలను కనిపెట్టడంపై ఫోకస్ పెట్టిన అధికారులు.. స్లీపర్ సెల్స్‌ను గుర్తించడమే లక్ష్యంగా దాడులు చేపడుతున్నారు. కాగా, ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పహల్గాంలోని మినిస్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. సమీపంలోని అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక బైసరాన్ వ్యాలీలోని పచ్చిక బైళ్లపై సేద తీరుతున్న పర్యాటకులపై దాడి చేసింది. వారి కుటుంబ సభ్యుల ముందే విచక్షణా రహితంగా కాల్చి చంపింది. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు.. మావోయిస్టు మృతి



మొదటిపేజీ తరువాయి కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల కోసం బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# బెంగళూరు తొక్కిసలాట.. మృతులు వీళ్లే..

మొదటిపేజీ తరువాయి వివరాలను అధికారులు తాజాగా వెల్లడించారు. మరణించిన వారంతా 40 ఏళ్లలోపు వారే కావడం గమనార్హం. 13 ఏళ్ల బాలిక, ముగ్గురు టీనేజర్లు, 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు గల వారు ఆరుగురు ఉన్నారు. మృతులను దివ్యాన్షి (13), దొరేషా (32), భూమిక్ (20), సహానా (25), అక్షత (27), మనోజ్ (33), శ్రవణ్ (20), దేవి (29), శివలింగ (17), చిన్మయి (19), ప్రజ్వల్ (20)గా గుర్తించారు. పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించారు. సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగ్రత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ స్థాయిలో క్రికెట్ అభిమానులు తరలివచ్చారు. పాసులు, టికెట్లు ఉన్న వారినే లోపలకు అనుమతించాల్సి ఉన్నప్పటికీ తమ ఆర్‌సీబీ హీరోలను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో స్టేడియం ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది.

# మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి పలువురు వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. అంబటి రాంబాబుపై బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 353 కింద పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పట్టాభిపురం సీఐపై 'నీ అంతు చూస్తానంటూ' పరుష పదజాలంతో అంబటి రాంబాబు విరుచుకుపడిన సంగతి తెలిసిందే. బుధవారం గుంటూరులోని సిద్ధార్థనగర్‌లోని తన నివాసం నుంచి అంబటి రాంబాబు తన అనుచరులతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా కలెక్టరేట్‌కు బయలుదేరారు. అక్కడ పోలీసులు అడ్డుచెప్పడంతో.. కుందుల రోడ్డు జంక్షన్‌లోని వివేకానంద విగ్రహం నుంచి మళ్లీ ప్రదర్శనగా కంకరగుంట ఓవర్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. అక్కడ కూడా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సీరియస్ అయిన అంబటి తనను ఎందుకు అడ్డుకుంటున్నారని సీఐ వెంకటేశ్వర్లుతో వాగ్వాదానికి దిగుతూ.. పోలీసు సిబ్బందిని నెట్టేసే ప్రయత్నం చేశారు. ర్యాలీకి అనుమతి లేదని, ఓవర్ బ్రిడ్జి మీదకు ఒకేసారి ఇంతమందిని వెళ్లనిచ్చేది లేదని సీఐ చెప్పారు. దీంతో రెచ్చిపోయిన అంబటి రాంబాబు.. ఎలా పోనివ్వరో చూస్తానంటూ సీఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాలీకి అనుమతించేది లేదని మరోసారి సీఐ స్పష్టం చేశారు. సహనం కోల్పోయిన అంబటి సీఐపై అభ్యంతరకరంగా మాట్లాడారు. మర్యాదగా మాట్లాడాలని వెంకటేశ్వర్లు అన్నారు. దీంతో అంబటి ఇంకా రెచ్చిపోయారు. ఈ క్రమంలో 'మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరని' సీఐ అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం: పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని ఉద్ఘాటించారు పవన్ కళ్యాణ్. పర్యావరణ పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇవాళ(గురువారం) అనంతవరంలోని ఏడీసీఎల్ పార్క్‌లో వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మంత్రులు, హాజరయ్యారు. అనంతవరం పార్క్ సమీపంలో రాగి, వేప మొక్కలను చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాటారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కోటి మొక్కలు నాటాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రమాణం చేశారు.



## తెలంగాణ మంత్రి కొండా సురేఖకు అస్వస్థత

హైదరాబాద్: తెలంగాణ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఈరోజు ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. అయితే ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.



## చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి

అమరావతి : వేసవి సెలవుల్లో సరదాగా గడపడానికి ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు ప్రమాదవశాత్తు చెరువులో పడి దుర్మరణం చెందారు. చిత్తూరు జిల్లా వి.కోట మండలం మొట్లపల్లిలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కుషాల్, నిఖిల్, జగన్ అనే ముగ్గురు స్నేహితులు సమీపంలోని చెరువులో ఈత కోసం వెళ్లారు. వీరిలో ఒకరు చెరువులో మునిగిపోతుండగా మరో ఇద్దరు అతడిని కాపాడేందుకు దిగారు. ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు మరొకరిని ఒడ్డుకు చేర్చి చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు ఉండడంతో వారి కుటుంబంలో , గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం

మన గళం డోన్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని అన్నా క్యాంటీన్ సమీపంలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర %-% హరితాంధ్రప్రదేశ్" కార్యక్రమం కింద మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని అందించాలంటే ప్రకృతిని ప్రేమించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటం, మొక్కలు నాటటం వంటివి చిన్నచిన్న కృషిలా కనిపించినా, దీర్ఘకాలికంగా పెద్ద మార్పులకు దారితీస్తాయి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజలందరికీ పర్యావరణంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ హరికిషన్, ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై స్పందించాలి జీతాలు పెంచాలని ఎమ్మెల్యే కోట్లకు వినతి



మన గళం డోన్ మున్సిపల్ కార్మికుల సమస్యల పైన డోన్ నియోజకవర్గం ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్ గారు అబ్బాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులు వాటర్ ఆపరేటర్లు మోటార్ ఆపరేటర్లు ఎలక్ట్రిసిటీ విభాగం. కంప్యూటర్ విభాగం. 1. స్కిల్ అండ్ సెమీ స్కిల్డ్ తదితర విభాగంలో పనిచేస్తున్నటువంటి వారికి న్యాయం చేయాలని 2.కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 3.ఉద్యోగ భద్రత కల్పించాలని 4.రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలి 5.టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ 29,200 24,400 .6.విధి. నిర్వహణలో చనిపోయిన కార్మికునికి 10 లక్షలు మరియు విధి నిర్వహణలో అంగవైకల్యం కలిగిన కార్మికునికి ఐదు లక్షలు ఇవ్వాలి 7.15 సంవత్సరాల పైబడిన వారిని రెగ్యులర్ చేయాలని ఈరోజు డోన్ పట్టణంలోని అన్న క్యాంటీన్ దగ్గర హరితాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఒక వినతి పత్రం అందించడం జరిగినది డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వానికి చెప్తానని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జిల్లా కార్యదర్శి హరి నాయకులు గౌస్ చంద్ర భాస్కర్ అజయ్ సంజీవుడు తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొనడం జరిగినది

## మూడొందల ఎకరాలపై నాయకుల కన్ను!

- నాయకులకు జై కొట్టిన పోలీసు?
- అందుకు సహకరించని తహశీల్దార్ బదిలీకి రంగం సిద్ధం?




దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్ది కోవాలన్నటుగా.... ఓ నాయకుడి కన్ను గోనెగండ్ల మండల పరిధిలో ఉన్న వివాదాస్పద భూమి మూడు వందల ఎకరాల పైకన్ను పడింది. ఎలాగైనా ఆ భూమిని అడ్డు పెట్టుకొని భారీ మొత్తం లో సంపాదించు కావాలని, వివాదాస్పద భూమి రికార్డులను, నాయకులకు అనుకూలంగా మార్చాలన్న ప్రతి పాదన తహశీల్దార్, పోలీసుల దృష్టికి తీసుక వెళ్లినట్లు విశ్వసనీయ సమచారం. వివాదాస్పద భూముల వ్యవహారంలో ఎలాంటి పని చేయడానికైనా తాము సిద్ధమని స్థానిక రక్షణ శాఖ అధికారులు, నాయకుల ప్రతిపాదన కు జై కొట్టినట్లు సమాచారం. వివాదాస్పద భూముల వ్యవహారంలో నాయకులకు అనుకూలంగా వ్యవహరించేందుకు తహశీల్దార్ ఒప్పుకోక పోవడం... తహశీల్దార్ బదిలీ కి రంగం సిద్ధం అయినట్లు సమాచారం. నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీసులు ఇప్పటికే నాయకుల సూచన మేరకు పని చేస్తున్నట్లు తెలిసింది. నిబంధనల కు విరుద్ధంగా రైతులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం తహశీల్దార్ ను తప్పించి నాయకులకు అనుకూల మైన తహశీల్దార్ కు పోస్టింగ్ ఇప్పించేందుకు పావులు కదుపుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కోట్ల





మన గళం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా మంజూరైన రూ.66,73,834/(అక్షరాల అరవై ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు రూపాయలు ) విలువైన చెక్కులు లను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా డోను, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలలోనివారు వివిధ అనారోగ్య పరిస్థితులకు గురి కావడం వలన సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోగా వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను. తక్షణమే పునరుద్ధించాలి ప్రజల సౌకర్యంకలిగించాలని సిపిఐ డిమాండ్

**- జూన్ 7. 8 తేదీల్లో సంతకాల సేకరణ 9వ తేదీన రైల్వే స్టేషన్ లో ఎదుటధర్నాలు చేపడతామని వారన్నారు**

మన గళం డోన్ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వరంలో స్థానిక నక్కి రామన్న భవనంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు మాట్లాడుతూ నిరంతరం కరువుకాటకాలతో బాధపడుతూ అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడకు కోస్తా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైలు కరోనా సందర్భంగా రద్దుచేసి నాలుగు సంవత్సరాలు గడిచిన లేకపోవడంతో ప్రతిరోజు వీధులు నిర్వహించే ఉద్యోగులు ఉపాధి పొందే చిరు వ్యాపారంలో చదువుకొని విద్యార్థులు నిరుద్యోగులు యువకులు రైతులు వ్యవసాయ వలన కూలీలు భవన నిర్మా కార్మికులు పేద ప్రజలు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్డు సౌకర్యం లేకప్రజల సౌకర్యంతమైన రైలు తక్షణమే పునర్ధించాలని మరియు నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రంలో నంద్యాల జంక్షన్ నుండి పలు జిల్లాల కేంద్రాల మీద నూతన రైళ్లను నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైల్వే శాఖ పై ఒత్తిడి తెచ్చేందుకు సిపిఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమానికి ప్రజల సంపూర్ణంగా పాల్గొని జూన్ 9వ తేదీ రైల్వే ఎదుట జరిగే ధర్నాలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం. 1 కరోనా తర్వాత ప్రస్తుతం గా నడుస్తున్న హుబ్లీ విజయవాడ విజయవాడబిహుబ్లీ 17 329.. 17 330.. ను ప్యాసింజర్ గా మార్చి బెంగళూరు కంటోన్మెంట్ విజయవాడ బెంగళూరు 56564..56563

పునరుద్ధరిం చి పాత సమయానికి నడపాలి

2 పూర్వ రాజధాని కర్నూల్ మచిలీపట్నం 07 0 68బి07 0 6 7..ను రాయచూరు కర్నూలు కాకినాడ రైళ్లు తక్షణమేపునరుద్ధరించాలి

3 నంద్యాల నుండి డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూల్%uశీ% 77216ను గుత్తిమీదుగా



అనంతపురం వరకు పొడిగించాలి

4 డోన్ రైల్వే జంక్షన్ లో రైలు రద్దీ పెరిగినందున అన్ని ప్లాట్ ఫారం లను కలుపుతూ వృద్ధులు దివ్యాంగుల ప్రయాణ సౌకర్యం కోసం లిఫ్ట్ ను రోప్ వేను ఏర్పాటు చేయాలిు డోన్9న రైల్వే స్టేషన్ ఎదుట జరిగే ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తూ ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కటారు కొండ సర్పంచ్ నక్కి లెనిన్ బాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ మండల కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

# మొక్కలను నాడుదాం... హరితాంధ్రాను చేద్దాం .. ఉగ్రసేనా రెడ్డి.

మన గళం అవుకు : మొక్కలను నాటుదాం హరితాంధ్రాను సాధిద్దాం అని అవుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి గురువారం అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం లోని రామాపురం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమ%శీ% లో ఉగ్రసేనారెడ్డి పాల్గొని మొక్కలను నాటడం జరిగింది. మొక్కల నాటడం అనంతరం ఉగ్ర సేనా రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం వనమహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నరు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని ఈరోజు నుండి ప్రారంభించాలి. అందులో భాగంగా ప్రతి ఒక్కరు తమవంతుగా ఒక మొక్కను నాటి రేపటి బావి తరానికి ఆరోగ్యకరమైన వాతావరణము అందించాలని ఆయన పిలుపునిచ్చాడు.




# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (04.06.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామి వారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జున స్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.



# ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తు స్వీకరన...




మన గళం అవుకు నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి, ఏడవ తరగతి ,ఎనిమిది, తొమ్మిది ,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయాలని విద్యాశాఖ అధికారుల మేరకు శుక్రవారం నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హెమియా తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించేందుకు ఈ నెల 5 నుంచి 20 వరకు అవకాశం కల్పించరు. ఆన్లైన్లో 10 నుంచి 20 వరకు దరఖాస్తులు తీసుకుంటారు. గతంలో ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థులకు పాఠశాల స్థాయిలో 24న నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను 25న విడుదల చేస్తారు , 26న ధ్రువపత్రాలను పరిశీలిస్తారని ప్రిన్సిపాల్ హేమీమా తెలియజేశారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (04.06.2025) శ్రీ యడవల్లి శ్రీనివాస్ భాగవతార్, కడప వారిచే శివపార్వతుల కల్యాణం పై హరికథాగానం ఏర్పాటు చేయబడినది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ ఎం. పవన్ కుమార్, హార్మోనియం సహకారాన్ని శ్రీ వై. శ్రీ నివాసరావు అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (01.06.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (04.06.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (01.06.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# శ్రీశైలం అన్నదానం వితరణ కు భారీ విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (05.06.2025) దేవస్థానం నిర్వహిస్తున్న, శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,01,116/-లను శ్రీ వి. పుల్లయ్య రత్నావతి, తూర్పుగోదావరి వారు విరాళాన్ని అందజేశారు. పర్యవేక్షకులు జి.రవికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం







మనగలం : సున్నిపెంట స్థానిక సున్నిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులతో ప్రిన్సిపాల్ శ్రీ ఆర్ మా రెన్న గారు జీవరాశులు మరియు మనుషుల మధ్య పర్యావరణము సమతుల్యం చేస్తుందని విద్యార్థులకు వివరించారు సమావేశం అనంతరం విద్యార్థులు సున్నిపెంట గ్రామంలో ర్యాలీ ద్వారా పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు నినాదాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో %చీూ% ఆఫీసర్ %ణతీ% వి. అబూబాక్కర్, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

హైందవ సామ్రాజ్య నిర్మాత శివాజీ

పుణ్యభూమి అయిన భారతావనిలో అనేకానేక దేశ భక్తులు తమ జీవితమే ధర్మంగా, ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యులైనారు. వారిలో నిత్య స్మరణీయుడు శివాజీ. శాలివాహన శకం 1596 ఆనంద నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్ పూర్వం మూడు ఘడియల ముహూర్తాన 1674 జూన్ 6న, చత్రపతి శివాజీ సింహాసనాన్ని అధిష్టించాడు. తద్వారా తొలి స్వరాజ్య సంస్థాపకుడైనాడు. అందుకే జ్యేష్ఠ శుక్ల త్రయోదశిని "హిందూ సామ్రాజ్య దినం"గా జరుపు కుంటారు. నేలకొరిగిన హిందూ ధ్వజాన్ని, మళ్లీ ఉత్తుంగ శిఖరాలలో ఎగురవేసి, మృతప్రాయమై ఉన్న హిందుత్వంలో అమృతాన్ని నింపి, ప్రాణప్రతిష్ట చేసిన మహనీయుడు శివాజీ. అతి సామాన్య బాల్యం, సాహసోపేత యవ్వనం, ప్రదర్శిత ధైర్యం, రాజనీతిజ్ఞత, చతురత, హిందువులలో మేల్కొల్పిన ఆ పూర్ణ దేశభక్తి అజరామరాలు. మహారాష్ట్ర ప్రాంతంలో, యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం, 1307 మార్చి 24 తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనము చేయబడగా, 350 ఏళ్ళ వరకు మరియొక ఒక హిందూ సామ్రాజ్యమే లేకుండెను. ఔరంగాబాద్ సమీపాన వేరూడ్ గ్రామానికి చెందిన మాలోజీ రావు అహ్మద్ నగర్ సుల్తాన్ నిజాం షాహీ కొలువులో ఉద్యోగియై, శక్తియుక్తులతో పూనా జాగీరును సంపాదించాడు. మొగలులతో యుద్ధం చేస్తూ 1605 లో మరణించాడు. అప్పటికి మాలోజి రావుకు 5ఏళ్ల శహాజి, 3 ఏళ్ల అరిఫ్ జీ కుమారులు ఉండిరి. మాలోజీ తమ్ముడగు విటోజీ వద్ద పెరగగా, నాటి నిజాం షాహీ కొలువులోని సర్దార్ లఖుజీ రావు కూతురు జిజియాబాయితో శహాజీ వివాహం జరిగింది. చిన్నతనంలోనే అత్త వారి ఇంటికి వచ్చిన జియాకు దేశ పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగింది. గోవధలు, దేవాలయాలు విగ్రహాల ధ్వంసాలు, ఆస్తుల దోపిడీలు, ఇళ్ల దహనాలు చూశాక ఆమెలో జుగుప్స రేగింది. బాల్యముననే రామాయణ, భారతాది గ్రంథాల పఠనం మూలంగా, విదేశీ పాలన నుండి విముక్తి కలిగి, రామరాజ్య స్థాపన కావాలనే కోరిక ప్రబలమైన నిలిచింది. జిజియాబాయి తండ్రి లఖుజీ రావు కు ముగ్గురు కుమారులు కాగా, వారి పలుకుబడులు నిజాం షాహికి కన్నెర్ర గావించగా, తన రాజధాని యగు దౌలతాబాద్ కు, ఆయన కుమారులను పథకం ప్రకారం పిలిపించి, నలుగురిని 1629 జూలై 25 ఆషాడ పౌర్ణమి నాడు హత్య గావించాడు. శహాజీ మొగలుల వద్ద పనిచేస్తున్న సమయాన, 1630 ఫిబ్రవరి 19వ తేదీన, "భావి హైందవసామ్రాజ్య నిర్మాత" అయిన శివాజీ జన్మించాడు. శహాజీ తన జాగీరు పాలనా నిర్వహణకై, పండితుడు, పాలనాదక్షుడు "దాదాజీ కొండదేవ్" అనే బ్రాహ్మణుని నియమించుకోగా, జిజియాబాయి, కుమారునితో సహా ఆయన పర్యవేక్షణలో ఉండిరి. దాదాజీ కొండదేవ్, శివాజీకి వయసుకు తగ్గ విద్యలు, చక్కని శిక్షణనిచ్చి, పదవ ఏట వివాహం కూడా చేశాడు. వివాహానికి రాలేని తండ్రిని కలవడానికి బెంగళూరు వెళ్ళిన శివాజీకి, తండ్రి బీజాపూర్ ను చూపించగా, తురుష్కుల వల్ల ఉజ్వలమైన విజయనగర సామ్రాజ్యం విధ్వంసం, ఫలితంగా కొల్లగొట్ట బడిన ధనముతో వారు ఆనందంతో తులతూగే సంఘటనలు, హృదయంలో ప్రతిష్ఠితాలైనాయి. శివాజీ స్వాతంత్ర్య భావాలను గ్రహించిన శహాజీ, తన కుమారుని పూనాకు పంపుతూ, శాం రావు రాంఘెకర్ అనే అనుభవజ్ఞుని పీష్వా గా నియమించాడు. దేశభక్తి ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీకి, తల్లి శిక్షణ లోనే రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యము నిర్మాణం చేయాలని కోరిక స్థిరపడింది. శివాజీ జాగీరు లో రాంఝూ గ్రామపు పటేలు, ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేల్ ను బంధించ, వధించి, కాళ్లు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడయ్యాడు. కాశ్మీరం నుండి కావేరి వరకు మధ్యనున్న చాందా గోండు వనం వదిలి, మిగిలిన దేశమంతా తురుష్కుల ఆధీనంలో ఉండెను. దేవగిరి, విజయనగరం రాజ్యాలు స్థాపించాక, రెండుసార్లు శహాజీ చేసిన ప్రయత్నాలు విఫలం కాగా, శివాజీ మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం పాటుపడిన దేవాలయం, కొండ గుహ, కీకారణ్యం, ఇసుక తిన్నె లాంటి ప్రదేశాలలో చర్చోప చర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన "కాన" లోయలోని "తోరణ దుర్గాన్ని" జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. అందు లభించిన నిధితో, తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న "మురుంబ దేవ" గిరి పై, కొత్త కోటను నిర్మించి "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత "కువారి" కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కు పచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత "కొండనా కోట"ను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. "శివరళ", "సుభాను మంగళి" దుర్గాలను వశపరచు కున్నాడు. ఇంతలో 1648 జూలై 25న శహాజీ, వజీరు ముస్తఫా, బాజీ ఘోర్పడెలు సైన్యంతో శహాజీ బంధించాడు. బీజాపూర్ సుల్తాన్ ను శరణు వేయడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే ప్రశ్నలకు తల్లి జిజియాబాయి, తన మాంగల్యం కన్నా దేశభక్తిని ప్రోత్సహించి సమాధానం లభింప జేసింది. పురంధర కోటలో ఉన్న శివాజీ, కొద్ది సైన్యానికి ఫతేఖాను సైన్యానికి భీకర యుద్ధం జరగగా, శివాజీకే విజయం చేకూరి, చివరకు 1648 ఆగస్టు 8న ఫతేఖాను ఓడింప బడ్డాడు. పురంధర దుర్గంలో ఫతేఖాను, బెంగళూరులో ఫరాదఖాన్ ఓటమి పాలు కాగా, బీజాపూర్ లో శహాజీ కూడా 1649 మే 16న జేష్ఠ లేక పౌర్ణమి నాడు బంధ విముక్తుడైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా, శివాజీ వారిని బంధించి ఉచిత పదవులు కట్టబెట్టి, నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానది సమీప టావలి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేక పోగా, ఆయన భార్య దత్త పుత్రునిగా యశ్వంత రావు కు పదవిని ఇచ్చాడు. ఆయన శివాజీ అధికారానికి ఇష్టపడని కారణాన, 1656 లో యుద్ధంలో ఓడించి స్వరాజ్యంలో కలుపు కున్నాడు. దీనిలో అంతర్భాగంగా కొండ ప్రాంతమైన "రాయగిరి" కోట నే కొన్నాళ్ళకు శివాజీ రాజధానిగా "రాయగడ దుర్గం"గా ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్ షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదార్ ఐన, ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న రాజ్యంలో కలుపు కున్నాడు. బీజాపూర్ ప్రాంతంనుండి కోండ్వానా, కొంకణ, దండ రాజపురి, భీమండి, కళ్యాణి, మాహు తదితర కోటలను, పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని చేయించాడు. కటావ్, మయని, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాలిఘడ్,ఎగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కార తలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావ సింహ, జస్వంత్ సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్, సూరత్ నగరాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ జైత్రయాత్ర ఫలితంగా శాలివాహన శక 1596 ఆనంద నామ సంవత్సర జ్యేష్ట శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్పూర్వ మూడు ఘడియల సుముహూర్తాన 1674 జూన్ 6 న సింహాసనాన్ని అధిష్టించాడు. రాజ్యాభిషేక అనంతరం రాజ్యారోహణం జరిగింది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన నాయకులు మరియు అధికారులు






మన గళం కోడుమూరు: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, కోడుమూరు నియోజకవర్గం, కర్నూలు మండలం, గార్గేపురం దగ్గర ఉన్న అటవీ మహోత్సవంలో జిల్లా ఫారెస్ట్ అటవీ అధికారి ఆహ్వానం మేరకు కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మరియు పత్తికొండ శాసనసభ్యులు %ఖ.జు%. శ్యాం బాబు మరియు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా హాజరై మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. అలాగే వనమహోత్సవంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆహ్లాదకరమైన పరికరాలను పరిశీలించి ప్రారంభించారు అలాగే స్థానికంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని సంరక్షిస్తూ కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే భావితరాలకు మనం మొక్కలు పెంచి కాలుష్యం లేని మంచి వాతావరణాన్ని వారికి అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ సమావేశంలో జిల్లా అటవీ సంరక్షణ అధికారి మరియు నాయకులు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2025 26 విద్యా సంవత్సరం సంబంధించిన పాఠ్య పుస్తకాలను మండలంలోని అన్ని పాఠశాలలకు పంపిణీ

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక జివిఆర్ జడ్పీ హై స్కూల్ నుండి 2025 26 విద్యా సంవత్సరం సంబంధించిన పాఠ్య పుస్తకాలను మండలంలోని అన్ని పాఠశాలలకు పంపిస్తున్నారు మండలంలోని అన్ని పాఠశాలలు ఈనెల 12వ తేదీ ప్రారంభం కానుండటంతో అప్పటికంత మండలంలోని అన్ని పాఠశాలలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను మండల స్టాక్ పాయింట్ అయిన జి.వి.ఆర్ జడ్పీ హైస్కూల్ కోడుమూరు నుండి మండలంలోని ప్రాథమిక ,ఉన్నత పాఠశాలకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు డిక్షనరీలు సరఫరా చేయడం మండలంలో దాదాపు గా 8940 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఈ కిట్లను ఇవ్వడానికి పాఠశాల ప్రారంభం నాటికి అందుబాటులో ఉంచి పాఠశాలలు తెరిచిన రోజు విద్యార్థులు విద్యార్థులకు అందించనున్నట్లు ఎంఈఓ 2 శ్రీ కైమూర్ భాష తెలియజేశారు ఈ కిట్లను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన పుస్తకాలను రూపొందించి సరఫం చేయడం జరుగుతుం దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు



## కోడుమూరు వివేకానంద డిగ్రీ కళాశాలలో జూన్ 9న జాబ్ మేళా

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో లో జూన్ 9న జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నారు స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో ఈనెల జూన్ 9న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మరియు స్కిల్ అధికారి ఆనంద్ రాజ్ కుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకొని 18 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్నవారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఈ జాబ్ మేళాకు 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని వారు తెలియజేశారు అనంతరం జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్ను గురువారం విడుదల చేశారు కాబట్టి యూత్ యువకులంతా ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు



## కోడుమూరులో క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరులో క్రికెట్ బెట్టింగ్ మాఫియాపై కోడుమూరు ఎస్సై ఎర్రి స్వామి పోలీసు బృందం దాడులు జరిపారు. గురువారం సీఐ మన్సూరుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో బెట్టింగ్ లకు పాల్పడుతున్న కోడుమూరు కు చెందిన వినోద్, వేణుగోపాల్, సోమశేఖర్, భాస్కర్ రెడ్డి నలుగురు బుకీలను అరెస్టు చేశారు. వీరి దగ్గర నుంచి రూ.3.40 లక్షల నగదు, నాలుగు సెల్ ఫోన్లను సీజ్ చేసి చేసినట్లు, నిందితులను రిమాండ్ కు తరలించారు



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక







# ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగండి..



మన గళం : ప్రతి రోజు పొద్దున్నే నిద్ర లేవగానే మన శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి కొన్ని సహజమైన పదార్థాలు తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో ఒకటి కొత్తిమీర. మన వంటగదిలో ఎప్పుడూ ఉండే ఈ కొత్తిమీర ఆకులను నీటిలో మరిగించి తాగితే చాలా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి.కొత్తిమీర ఆకులలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్ వంటి చాలా ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి. ప్రతి రోజు ఉదయం కొత్తిమీర నీటిని తాగడం వల్ల మన శరీరంలోని క్లోమ గ్రంధులు సరిగ్గా పనిచేయడం మొదలవుతుంది.కొత్తిమీరను తక్కువ మంటపై నీటిలో మరిగించి.. ఆ నీటిని గోరువెచ్చగా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని చెడు పదార్థాలను బయటకు పంపడంలో ఇది బాగా సహాయపడుతుంది. దీని వల్ల కిడ్నీలు బాగా పనిచేస్తాయి. విష పదార్థాలు తొందరగా బయటకు వెళ్లే అవకాశాలు పెరుగుతాయి.కొత్తిమీరకు సహజంగా మూత్రాన్ని ఎక్కువ చేసే గుణం ఉంటుంది. శరీరంలో నీరు నిలిచిపోవడం లేదా వాపులు ఉన్నవారికి కొత్తిమీర నీరు చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. ముఖ్యంగా కిడ్నీలపై పడే ఒత్తిడిని తగ్గించే శక్తి ఈ ఆకులలో ఉంటుంది.కొంతమందికి కిడ్నీల్లో రాళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి సమస్యలను ముందుగానే రాకుండా చూసుకోవాలంటే కొత్తిమీర నీటిని తరచూ తాగడం మంచిదని నిపుణులు అంటున్నారు. దీనిలోని సహజ గుణాలు మూత్రనాళాలను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి.ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. మూత్రం ద్వారా అనవసరమైన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా శరీరం శుభ్రంగా ఉండి, మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది. పొద్దున్నే నిద్ర లేవగానే కొత్తిమీరతో చేసిన ఈ గోరువెచ్చని నీటిని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది పూర్తిగా సహజమైన పద్ధతిలో పనిచేస్తుంది. అయితే ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తాగడం మొదలుపెట్టే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ఉత్తమం.

# ఆరోగ్య చింతలన్నీ తీర్చే చింతాకు..



మన గళం : వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ బాల్యంలో అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. మనలో చాలా మందికి చిన్న తనంలోని మధుర స్మృతుల్లో చింతకాయలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. ముఖ్యంగా మలేరియా, డయాబెటిస్, రక్తహీనత వంటి పలు ఆరోగ్య సమస్యలను నివారించే శక్తి వీటికి ఉంటుంది. ఇక వచ్చేది వర్షాకాలం కాబట్టి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మందులకు బదులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సురక్షితంగా ఉండొచ్చు. చింతాకు వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య చింతలన్నీ తీరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చింత ఆకుల రసం మలేరియాకు కారణమయ్యే ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి, ఈ ఆకుల రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలేరియా రాకుండా నిరోధించవచ్చు.మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో చింతాకులను చేర్చుకోవడం ద్వారా శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు.ఇందులో ఉండే సహజ పదార్థాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి.చింతాకులు శరీరానికి ఉత్తేజాన్నిచ్చే లక్షణాలను కలిగి ఉంటాయి. అవి రక్తహీనత, అలసట వల్ల కలిగే వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా ఈ ఆకుల నుంచి తయారుచేసిన కషాయం లేదా రసం తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.చింతాకులలో విటమిన్ సి (ఆస్కార్బిక్ ఆమ్లం) పుష్కలంగా ఉంటుంది. ఇది స్కర్వీ అనే వ్యాధిని నివారిస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం వల్ల కలిగే మలినాలు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది.గాయాలు లేదా చర్మ ఇన్ఫెక్షన్లపై చింతపండు ఆకుల రసాన్ని పూయడం వల్ల అవి వేగంగా నయం అవుతాయి. ఇందులో ఉండే క్రిమినాశక లక్షణాలు చర్మంపై రక్షణ కవచంగా పనిచేస్తాయి.చింతపండు రసం తీసుకోవడం వల్ల పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది పాల నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది. ఇది శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. చింతపండు ఆకులు పీరియడ్స్ సమయంలో నొప్పి, అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ ఆకులను ఆహారంలో తీసుకోవడం వల్ల గర్భాశయ నొప్పి కూడా తగ్గుతుంది.దీనితో పాటు చింతపండు ఆకులు మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఆకులు మూత్ర నాళాన్ని శుభ్రంగా ఉంచడంలో, మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయి.చింతపండు ఆకులు శరీరంలో వాయువు, పిత్తం, కఫం సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి.

# ఈ పండ్లను రాత్రిపూట ముట్టుకోకండి..?



మన గళం : ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు చాలా ముఖ్యమైనవి. కానీ అన్ని పండ్లను ఎప్పుడైనా తినొచ్చు అనుకోవడం తప్పు. ముఖ్యంగా రాత్రివేళల్లో కొన్ని పండ్లు తినడం వల్ల మన ఆరోగ్యానికి మంచిది కాదు. సిట్రస్ పండ్లు.. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి మంచి యాంటీఆక్సిడెంట్ లా పనిచేస్తాయి. కానీ రాత్రి పడుకునే ముందు తింటే ఎసిడిటీ ఎక్కువయ్యే అవకాశం ఉంది. కడుపులో మంటగా అనిపించవచ్చు. అందుకే వీటిని నిద్రపోయే ముందు తినకూడదు. పుచ్చకాయలో నీరు చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. కానీ రాత్రి సమయంలో తింటే నిద్రకు ఇబ్బంది కలగవచ్చు. మూత్రం ఎక్కువగా వస్తుంది కాబట్టి నిద్రలో లేవాల్సి వస్తుంది. దీనివల్ల నిద్ర సరిగ్గా పట్టదు.అరటి పండులో కార్బోహైడ్రేట్లు, సహజమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శక్తిని ఇస్తాయి. కానీ రాత్రివేళ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల నిద్ర పట్టకపోవచ్చు. శరీరం ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాలంటే.. అరటి పండు వంటివి దూరంగా ఉంచడం మంచిది.చెర్రీలలో మెలటోనిన్ ఉండటం వల్ల నిద్రకు సహాయం చేస్తాయని అనుకుంటారు. కానీ వాటిలో ఉండే చక్కెరలు కొన్నిసార్లు అరుగుదలకు సమస్యలు కలిగించవచ్చు. కడుపులో ఇబ్బంది కలగవచ్చు. అందుకే చెర్రీలను రాత్రివేళల్లో తక్కువగా తినడం మంచిది. పైనాపిల్ తినడం వల్ల కడుపు శుభ్రంగా ఉండటం సహజమే. కానీ ఇది కొంతమందిలో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు కారణం కావచ్చు. రాత్రి పడుకునే ముందు తింటే ఇది కడుపులో ఇబ్బందిని కలిగించే అవకాశం ఉంది. అలాంటి సమయంలో దీన్ని తినకపోవడం మంచిది.ద్రాక్ష పండ్లలో సహజంగా షుగర్ ఉంటుంది. ఇవి శరీరానికి కొద్దిగా శక్తిని ఇస్తాయి. అయితే నిద్రకు ముందు వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోవచ్చు. దీని వల్ల నిద్ర సరిగ్గా పట్టదు.వేసవిలో అందరూ ఇష్టపడే మామిడి పండ్లలో షుగర్ స్థాయి ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట ఈ పండ్లను ఎక్కువగా తీసుకుంటే శరీరంలో వేడి పెరగడం, షుగర్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు రావచ్చు. ఆరోగ్యంగా జీవించాలంటే సరైన సమయంలో సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. రాత్రి వేళల్లో తేలికగా.. త్వరగా అరిగే ఆహారాన్నే తీసుకోవడం మంచిది. పైన చెప్పిన పండ్లను ఎక్కువగా లేదా తక్కువగా తినాలన్నా.. రాత్రి పడుకునే ముందు కాకుండా కొంచెం ముందుగానే తినడం మంచిది.

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు..!

మన గళం : మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్-కా, విటమిన్ జ, కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు.బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి.

# అరుదైన కలయికకు 'లైఫ్' ఇస్తుందా



మన గళం : మూవీ లవర్స్ ఎదురు చూస్తున్న బిగ్ డే వచ్చేసింది. కమల్ హాసన్, దర్శకుడు మణిరత్నం కలయికలో రూపొందిన థగ్ లైఫ్ ఇవాళ థియేటర్లలో అడుగు పెట్టింది. కర్ణాటక భాషకు సంబంధించి కమల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిషేధం విధించడంతో దీని మీద ఫోకస్ మరింత పెరిగింది. నాయకుడు లాంటి ఎవర్ గ్రీన్ క్లాసిక్ వచ్చిన 38 సంవత్సరాల తర్వాత రిపీటైన కాంబో కావడంతో అభిమానుల్లో ఓ రేంజ్ లో అంచనాలున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్ విక్రమ్ స్థాయిలో లేకపోయినా ఈ మధ్య కాలంలో సౌత్ సినిమాల పరంగా ఎక్కువ ట్రెండ్ అయిన మూవీ ఇదేనని చెప్పాలి. యుఎస్ ప్రీమియర్ల నుంచి మిశ్రమ స్పందన వినిపిస్తున్న నేపథ్యంలో ఇండియా టాక్ ఎలా ఉండబోతోందనేది కీలకం కాబోతోంది. తెలుగు వరకు ఏమంత బజ్ కనిపించకపోవడం కొంత ఆందోళన కలిగించే విషయమే కానీ విక్రమ్ లాగా రెస్పాన్స్ వస్తే అమాంతం పికప్ చూడొచ్చు. పైగా బాక్సాఫీస్ ఖాళీగానే ఉంది. చెప్పుకోదగ్గ పోటీ లేదు. ఈ అవకాశాన్ని వాడుకుంటే భారీ వసూళ్లు చూడొచ్చు. మూడు దశాబ్దాల ఎదురు చూపులకు బ్రేక్ వేస్తూ కమల్ మణిరత్నం కలవడం బాగుంది కానీ ఇంత అంచనాలను ఏ మేరకు తట్టుకుంటుందనేది వేచి చూడాలి. ఏఆర్ రెహమాన్ సంగీతం కోసం చూస్తున్న ఫ్యాన్స్ భారీగానే ఉన్నారు. కర్ణాటక వివాదంలో క్షమాపణ చెప్పకుండా చాలా దూరం తీసుకెళ్లిన కమల్ హాసన్ కు ఆ రాష్ట్రంలో బ్యాన్ కావడం వల్ల జరిగిన నష్టం వాళ్ళకేనని నిరూపించాలంటే ఇది బ్లాక్ బస్టర్ కావాలి. లేదంటే రివర్స్ లో ట్రోలింగ్ లాంటివి చవి చూడాల్సి రావొచ్చు. త్రిష, అభిరామి, శింబు, అశోక్ సెల్వన్, నాజర్ లాంటి క్యాస్టింగ్ హైప్ ని పెంచింది.

# వార్ 2 దర్శకుడి చేతికి ధూమ్ 4




మన గళం : బైక్ ఛేజింగ్ థ్రిల్లర్ అనే కొత్త జానర్ కి శ్రీకారం చుట్టిన సినిమాగా ధూమ్ కు బాలీవుడ్ లోనే కాదు ఇతర భాషల్లోనూ భారీ ఫ్యాన్స్ ఉన్నారు. మొదటి రెండు భాగాల్లో నటించిన జాన్ అబ్రహం, హృతిక్ రోషన్ కు వచ్చిన పేరు చూసి థర్డ్ పార్ట్ అమీర్ ఖాన్ ఏరికోరి మరీ నటించాడంటే దాని రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరిగి పన్నెండు సంవత్సరాలు గడిచిపోయాయి. 2013లో ధూమ్ 3 రిలీజయ్యాక మళ్ళీ కొనసాగింపు గురించి ఎలాంటి వార్తలు రాలేదు. ఇప్పుడా దిశగా అడుగులు పడుతున్నాయని సమాచారం. ప్రస్తుతం వార్ 2 తీస్తున్న దర్శకుడు అయాన్ ముఖర్జీకి ఆ బాధ్యతలు ఇస్తున్నట్టు ముంబై రిపోర్ట్. నిజానికి వార్ 2 కాగానే అయాన్ ముఖర్జీ బ్రహ్మాస్త్ర 2 తీయాలి. కానీ ప్రస్తుతమున్న పరిస్థితుల్లో అంత బడ్జెట్ కేటాయించలేమని, ఇంకొంత సమయం తీసుకుందామని నిర్మాత కరణ్ జోహార్ ప్రతిపాదించడంతో దాని స్థానంలో యష్ రాజ్ ఫిలిమ్స్ ధూమ్ 4కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. మెయిన్ లీడ్ గా రన్బీర్ కపూర్ ఎప్పుడో ఓకే చెప్పాడు. కథ పూర్తిగా వినకుండానే అయాన్ మీద నమ్మకంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇదంతా యానిమల్ టైంలోనే జరిగింది. ఇప్పుడు రన్బీర్ కు పెరిగిన ఇమేజ్ దృష్ట్యా ధూమ్ 4 కనక చేస్తే అంచనాలు ఓ రేంజ్ లో పెరిగిపోతాయి. అందుకే ఈ కాంబో మీద వర్క్ జరుగుతోందని సమాచారం. అసలు దీనికన్నా ముందు అయాన్ ముఖర్జీ వార్ 2తో ప్రూవ్ చేసుకోవాలి. టీజర్ లో జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ లని చూపించిన విధానం, విఎఫ్ఎక్స్ లోపాలు అతని మీద క్రిటిసిజం తీసుకొచ్చాయి. వాటిని పోగొట్టుకుని బ్లాక్ బస్టర్ సాధిస్తేనే అయాన్ మీద ఎంతైనా ఖర్చు పెట్టొచ్చనే నమ్మకం మరింత పెరుగుతుంది.

# భైరవం ఎదురీతకు ఇంకొక్క ఛాన్స్



మన గళం : ముగ్గురు హీరోలకు కంబ్యాక్ ఇస్తుందని భావించిన భైరవం ఆశించిన స్థాయిలో దూకుడు చూపించలేకపోతున్న వైనం వసూళ్లలో కనిపిస్తోంది. మొదటి రెండు రోజుల ఖలేజా రీ రిలీజ్ వల్ల ప్రభావితం చెందినప్పటికీ తర్వాతైనా పికప్ చూపించాల్సింది. అయితే యునానిమస్ టాక్ రాకపోవడం కలెక్షన్లను ప్రభావితం చేస్తోంది. దీనికి తోడు ఐపీఎల్ క్వాలిఫయ్యర్, ఫైనల్ మ్యాచులు వీకెండ్ తో పాటు వీక్ డేస్ సాయంత్రం, సెకండ్ షోల మీద దెబ్బ కొట్టాయి. ట్రేడ్ రిపోర్ట్స్ ప్రకారం భైరవం టార్గెట్ గ్రాస్ ముప్పై కోట్ల దాకా ఉంది. కానీ మొదటి వారం పూర్తయ్యే సమయానికి పది కోట్ల మార్కునే చేరుకుందని అంటున్నారు.అంటే లక్ష్యం ఇంకా పెద్దదే ఉంది. కంటెంట్ పరంగా మాస్ అంశాలు ఉన్నప్పటికీ గరుడన్ ని యధాతథంగా తీయడం, అవసరం లేని కామెడీని ఫస్ట్ హాఫ్ లో జొప్పించడం, మంచు మనోజ్ బాగా నటించినా అతను విలన్ కావడం, హీరోయిన్ అదితి శంకర్ మైనస్ కావడం లాంటి కారణాలు పబ్లిక్ టాక్ ని ఎఫెక్ట్ చేశాయి. ఇలాంటి సినిమాలు రెండో రోజుకే టాక్ లో మార్పు చూపించాలి. లేకపోతే లేవడం కష్టం. నిజానికి థియేటర్లలో చెప్పుకోదగ్గ పోటీ ఏదీ లేదు. భైరవం కనక బాగుందని అనిపించుకుని ఉంటే ఇవాళ లెక్కలు వేరుగా ఉండేవి. ఒక రకంగా మంచి ఛాన్స్ మిస్ చేసుకున్నట్టేనని ఫిగర్లు చెబుతున్న వాస్తవం. రేపు థగ్ లైఫ్ తో పాటు బద్మాష్ లాంటి మరికొన్ని చిన్న సినిమాలు బరిలో దిగుతున్నాయి. అన్నీ టాక్ మీద ఆధారపడినవే. కమల్ హాసన్ మణిరత్నం కలయిక మన ప్రేక్షకులను ఎగ్జైట్ చేయడం లేదు. సో ఓపెనింగ్స్ మరీ భారీగా రాకపోవచ్చు. సో భైరవం కనక సెకండ్ వీక్ లో పుంజుకుంటే బ్రేక్ ఈవెన్ ఛాన్సులు కొంత మేర పెరుగుతాయి.

# మంచు విష్ణుని టార్చర్ పెట్టిన విఎఫ్ఎక్స్



మన గళం : జూన్ 27 విడుదల కాబోతున్న కన్నప్ప కోసం ప్రమోషన్ల పరంగా విష్ణు అన్ని అస్త్రాలను వాడబోతున్నాడు. హరిహర వీరమల్లు వాయిదా వార్తల నేపథ్యంలో మళ్ళీ ఏమైనా మార్పు ఉండొచ్చేమోననే ఊహాగానాలకు చెక్ పెడుతూ అలాంటిదేమీ లేదని, ఈసారి టైంకి రావడం పక్కాని హామీ ఇస్తున్నాడు. త్వరలోనే ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభాస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని సమాచారం. ఇదిలా ఉండగా కన్నప్ప ప్రమోషన్ల సందర్భంగా మంచు విష్ణు చెబుతున్న సంగతులు ఆసక్తికరంగా ఉన్నాయి. ముఖ్యంగా విఎఫ్ఎక్స్ గురించి షాకింగ్ అనిపించేలా కొన్ని విషయాలు చెప్పాడు.కన్నప్ప విజువల్ ఎఫెక్ట్స్ విష్ణుని తీవ్రమైన టార్చర్ పెట్టాయి. అసమర్థుడైన ఒక సూపర్ వైజర్ ని పెట్టుకోవడం వల్ల ప్రాజెక్టు ఏకంగా ఏడాది ఆలస్యమైపోయింది. అప్పుడే తాను చేస్తున్న పొరపాటు ఏంటో విష్ణుకి అర్థమైపోయింది. ఆ తర్వాత ముంబై, చెన్నై, హైదరాబాద్ తో పాటు విదేశాల సంస్థలు కలిపి మొత్తం ఎనిమిది కంపెనీలకు ఈ పనులు అప్పజెప్పాడు. ఈ ఇష్యూ వల్ల విఎఫ్ఎక్స్ నిపుణుల అవసరం చాలా ఉందని గుర్తించిన విష్ణు త్వరలో మోహన్ బాబు యూనివర్సిటీలో మూడు సంవత్సరాల సిజికి సంబంధించిన డిగ్రీ కోర్సుని ప్రారంభించ బోతున్నారు. దీని వల్ల నిపుణుల కొరత కొంతైనా తగ్గించవచ్చని ప్లాన్. విఎఫెక్స్ వల్ల జరిగిన నష్టమే సుమారు 15 నుంచి 20 కోట్ల దాకా ఉండొచ్చని విష్ణు చెబుతున్న మాట. ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగార్వల్, శరత్ కుమార్ లాంటి క్రేజీ క్యాస్టింగ్ తో పాటు మోహన్ బాబు ప్రత్యేక పాత్ర పోషిస్తున్న కన్నప్ప థియేటర్ లో చూశాక మర్చిపోలేని ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని విష్ణు భరోసా ఇస్తున్నాడు.

# ఇంగ్లాండ్ క్లీన్‌స్వీప్
## ఏడు వికెట్ల తేడాతో గెలుపు



మన గళం : వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు 3-0తో చేజిక్కించుకొని క్లీన్‌స్వీప్ చేసింది. మంగళవారం రాత్రి జరిగిన మూడో, చివరి వన్డేలో ఇంగ్లండ్ జట్టు ఏడు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా 40ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన 246పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు కేవలం మూడు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. జేమీ స్మిత్(64బీ 28బంతుల్లో) తొలి అర్ధసెంచరీకి తోడు డకెట్(58) తొలి వికెట్‌కు 93పరుగులు జతచేశారు. ఆ తర్వాత రూట్(44) బ్యాటింగ్‌లో రాణించగా.. కెప్టెన్ బ్రూక్(26), బట్లర్(41) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. విండీస్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఇంగ్లండ్ 29.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 246పరుగులు చేసి గెలిచింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌ను ఇంగ్లండ్ బౌలర్లు నిలువరించారు. ఆదిల్ రషీద్(3/40)కి తోడు మహమూద్, కర్సే, పోట్స్ రెండేసి వికెట్లతో కట్టడి చేశారు. వెస్టిండీస్ బ్యాటర్లలో మోటీ(61), రూథర్ఫోర్డ్(70) అర్ధసెంచరీలతో రాణించగా.. జోసెఫ్(41) ఫర్వాలేదనిపించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జేమీ స్మిత్‌కు, సిరీస్ జో రూట్‌కు దక్కాయి. ఇరుజట్ల మధ్య మూడు టి20ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది.

# సెప్టెంబర్ 5న థాయ్ లాండ్‌తో భారత్ ఢీ



మన గళం : ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. 10 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్-బిలో ఉన్న భారత మహిళల హాకీ జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను థారులాండ్‌తో తలపడనున్నట్లు హాకీ ఇండియా(హెచ్ఐ) బుధవారం వెల్లడించింది. గత ఎడిషన్‌లో కాంస్యం సాధించిన టీమిండియా ఈసారి స్వర్ణ పతకంపై గురి పెట్టింది. ఈ టోర్నీ విజేత 2026 మహిళల ఎఫ్ఐహెచ్ ప్రపంచకప్ నేరుగా అర్హత సాధించనుంది. ఈ టోర్నీలో ఆడే 8జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. పూల్-ఏలో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ ఉండగా.. పూల్-బిలో భారత్, జపాన్, సింగపూర్, థారులాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థారులాండ్‌తో సెప్టెంబర్ 5న తలపడనుండగా.. 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, 8న సింగపూర్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టోర్నీకి భారతజట్టు కెప్టెన్‌గా సలీమా టెటే ఎంపికైన విషయం తెలిసిందే. 2017లో చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచింది.

# ఆర్‌సిబి విజయంలో కోహ్లి ముద్ర



మన గళం : విరాట్ కోహ్లి సుదీర్ఘ కాలంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు. ఈ క్రమంలో పలు సీజన్‌లలో ఆర్‌సిబికి సార థ్యం వహించాడు. పలుసార్లు జట్టును ఫైనల్‌కు కూడా తీసుకెళ్లాడు. అయితే ఐపిఎల్ ట్రోఫీ ని మాత్రం సాధించలేక పోయాడు. ప్రతి సీజన్‌లో భారీ ఆశలతో బరిలోకి దిగడం ఖాళీ చేతులతో తిరిగి రావ డం బెంగళూరుకు అలవాటుగా మారిపోయింది. ఈసారి కూడా ఆర్‌సిబి ట్రోఫీ సాధిస్తుందని ఎవరూ ఊహించలేదు. ఐపిఎల్‌లో బెంగళూరుకే అంకితమైన స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి వేరే ఆలోచనతో ఉన్నాడు. జట్టుకు ఈసారి ఎలాగైనా ట్రోఫీ సాధించి పెట్టాలని భావించాడు. పేరుకు రజత్ పటిదార్ కెప్టెన్‌గా ఉన్నా కోహ్లినే అన్ని తానై జట్టును ముందుకు నడిపించాడు. పటిదార్ ఎప్పటికప్పుడూ సలహాలు, సూచనలు ఇస్తూ అతనిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు. తాను కూడా బ్యాట్‌తో జట్టుకు అండగా నిలిచాడు. జట్టులోని ప్రతి ఆటగాడిలో ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగాడు. బ్యాట్‌తో రాణిస్తూనే ఫీల్డ్‌లో సహచరులను ఉత్సాహపరుస్తూ కోహ్లి జట్టు ట్రోఫీ సా ధించడంలో కీలక పాత్ర పోషించాడు. అంతేగాక సుదీర్ఘ కాలంగా తనకు అందని ద్రాక్షగా ఉన్న ఐపిఎల్ ట్రోఫీ లోటును తీర్చుకున్నాడు.

# వార్మప్ మ్యాచ్‌లోనే అర్ధశతకం బాదేశాడుగా!

మన గళం : ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్ 2025లో మెరిసిన రికెల్టన్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు ముందు జింబాబ్వేతో వార్మప్ మ్యాచ్‌లో అర్ధశతకంతో మెరిశాడు. లార్డ్స్ వేదికగా ప్రారంభమయ్యే ఫైనల్‌కి అతను కీలక ఓపెనర్‌గా దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ప్రోటీస్ జట్టు తమ విజయ అవకాశాలు మెరుగుపరచేందుకు లెజెండ్ స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా తీసుకుంది. రికెల్టన్ ఫామ్, బ్రాడ్ అనుభవం దక్షిణాఫ్రికా జట్టు ఆశల్ని మరింత పెంచుతున్నాయి. ఐపిఎల్ 2025లో మెరిసిన ముంబై ఇండియన్స్ ఆటగాడు ర్యాన్ రికెల్టన్, ఇప్పుడు ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ డబ్ల్యుటిసి ఫైనల్ 2025కి ముందు జింబాబ్వేతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అద్భుతంగా అర్ధశతకం సాధించి ప్రోటీస్ జట్టుకు అతను ఎంత కీలకమో మరోసారి రుజువు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సీజన్‌నే ఆడుతూ ?1 కోటి విలువైన రిక్రూట్‌గా ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ ఆర్డర్‌ను నడిపించిన రికెల్టన్, మొత్తం 14 మ్యాచ్‌లలో 388 పరుగులు చేసి మూడు అర్ధశతకాలు సాధించాడు. అత్యధికంగా 62లి స్కోరు నమోదు చేసిన ఈ ఎడమచేతి ఆటగాడు, 30 సగటుతో 150 స్ట్రైక్ రేట్‌తో ఆటను చక్కగా మలచాడు. ఈ ఐపిఎల్ ఫామ్‌ను కొనసాగిస్తూ, లార్డ్స్‌లో జింబాబ్వేపై జరిగిన వార్మప్ మ్యాచ్‌లో కూడా అర్ధశతకంతో మెరిశాడు. ప్రారంభ ప్రారంభంలో క్యాన్ డ్రాప్ అయినా, ఆ ఆనందాన్ని సద్వినియోగం చేసుకున్న రికెల్టన్ 62 పరుగులతో తన నైపుణ్యంతో సమర్థించుకున్నాడు. 28 ఏళ్ల ఈ యువ ఆటగాడు ఇప్పుడు లార్డ్స్‌లో జరగబోయే డబ్ల్యుటిసి ఫైనల్‌కి దక్షిణాఫ్రికా కంపెనీ ఓపెనర్‌గా భారీ బాధ్యతను భుజాలపై వేసుకుంటున్నాడు. జూన్ 11 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే ఈ పలు ఆశల పోరులో ప్రోటీస్ తమ తొలి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆస్ట్రేలియా గత సారి భారత్‌ను ఓడించి టైటిల్ గెలుచుకున్న నేపథ్యంలో, టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికా తన తుది సన్నాహకాల్లో భాగంగా క్రికెట్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా నియమించింది. 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన బ్రాడ్, జూన్ 9న లార్డ్స్ వేదికగా ప్రోటీస్ శిక్షణ శిబిరానికి హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరిగాయి. అతని విలువైన అనుభవం, ముఖ్యంగా టెస్ట్ ఫార్మాట్‌లో 600కి పైగా వికెట్లు తీసిన బ్యాక్‌గ్రౌండ్ దృష్ట్యా, కెప్టెన్ టెంబా బావుమా సారథ్యంలో ఆస్ట్రేలియాపై విజయాన్ని సాధించేందుకు కీలకంగా మారనుంది. ఈలా ఐపిఎల్‌లో మంచి ఫామ్‌తో రికెల్టన్, అలాగే బ్రాడ్ వంటి అనుభవజ్ఞుల మద్దతుతో డబ్ల్యుటిసి ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టు తన స్థాయిని చాటేందుకు సిద్ధమవుతోంది.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310